గుంతల రోడ్డుతో ఇబ్బందులు

- పెద్దఅడిశర్లపల్లి మండలంలో రోడ్లన్నీ అధ్వానం
- తరచూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- దశాబ్దాలుగా మరమ్మతులకు నోచుకోని రహదారులు


గుంతలమయంగా ఉన్న తిరుమలగిరికి వెళ్లే రహదారి


కేశంనేనిపల్లికి వెళ్లే రోడ్డు ఇలా..

పెద్దఅడిశర్లపల్లి : మండలంలో వివిధ గ్రామాలను కలిపే అనుసంధాన రహదారులు పూర్తిగా గుంతలమయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలలోని 86 ఆవాసాలకు 45 రహదారులు అనుసంధానంగా ఉన్నాయి. వీటిలో ఏ ఒక్క రోడ్డు సైతం నిర్వహణ నోచుకోక గుంతలమయంగా మారాయి. ఉమ్మడి మండలంలోని దుగ్యాల, తిరుమలగిరి, మల్లాపురం, అజ్మాపురం, వద్దిపట్ల, ఎర్రగుంటతండా, ఘనపురం, పోల్కంపల్లి, భీమనపల్లి, కేశంనేనిపల్లి, మేడారం, రంగారెడ్డిగూడెం, రోళ్లకల్లు, బాలాజీనగర్, నడింబావిగూడెం, ముఖ్యంగా మండల కేంద్రం నుంచి అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్దకు వెళ్లాలంటే గుంతల రోడ్డుతో నరకయాతన పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రం కావడంతో మండలంలోని పలుగ్రామాల నుంచి ప్రజలు ఆటోలు, ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలు, లారీలు, పాఠశాలల వాహనాలు నిత్యం మండల కేంద్రం గుండా వెళ్తుంటాయి. కాని రోడ్డు పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకోవడంతో వాహనదారులకు కష్టాలు తప్పడంలేదు. ముఖ్యంగా రాత్రి సమయంలో అయితే వాహనదారుల బాధలు వర్ణనాతీతం. చీకట్లో గుంతల కనిపించకపోవడంతో పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అధ్వానంగా తయారైన రోడ్ల నిర్మాణాలు చేపట్టి ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు.

దశాబ్దాలుగా నిర్వహణ శూన్యం

మండలంలో ఏఎమ్మార్పీ నిధులతో నిర్మించిన బీటీ రోడ్లు దశాబ్దాలు గడుస్తున్న నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలో 70శాతం వరకు ప్రాజెక్టు రహదారులే. ఎక్కడ చూసినా కంపచెట్లు, గుంతలే దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు రోడ్లపై ప్రయాణించాలంటే జంకుతున్నారు.

గుంతలతో నరకం చూస్తున్నాం



మండలంలో చాలా వరకు రోడ్లు మొత్తం గుంతలమయంగా మారడంతో నిత్యం నరకం అనుభవిస్తున్నాం. రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారినా ఎవరూ పట్టించుకోకపోవడం లేదు. గుంతల రోడ్డుపై ప్రయాణించేటప్పుడు కుదుపులకు లోనై ఒళ్లు హూనమవుతుంది.

– నామిరెడ్డి అంతిరెడ్డి ,తిరుమలగిరి.

నిర్వహణ కొరవడింది



మండలంలో రోడ్ల నిర్మాణం చేపట్టి దశాబ్దాలు గడుస్తున్నా నిర్వహణ కొరవడింది. మండలంలోని రోడ్లన్నీ కాలంచెల్లి అధ్వానంగా తయారయ్యాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి.

– మహేశ్వరం అరవింద్, పెద్దఅడిశర్లపల్లి

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి


లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిల్కాపురంలో గ్రామంలో ఏర్పాటు చేసి ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 121మంది లబ్ధిదారులకు ఆయన పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. ముప్పై ఐదేళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు మాజీ మంత్రి జానారెడ్డి ఎన్నో సేవలు అందించారని, ఆయన వారసులుగా తాము కూడా ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం నుంచే వచ్చే ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి చేకూరుతుందని, ఇందులో ఎలాంటి రాజకీయాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. పేదోడికి గూడుకు ఏర్పాటు చేయాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమని, అందులో భాగంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ మల్లీశ్వర్, హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ అంగోతు భగవాన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ కృష్ణా నాయక్, నాయకులు కట్టెబోయిన అనీల్ కుమార్, గడ్డం సాగర్‌రెడ్డి, వల్లందాసు వెంకటేశ్వర్లు, శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, చంద్రకళ, మునినాయక్, భాను తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతోనే దిగుబడి


మాట్లాడుతున్న శాస్త్రవేత్త లింగయ్య

నిడమనూరు : నాణ్యమైన విత్తనాలతో మెరుగైన దిగుబడి సాధించవచ్చని కంపసాగర్ వరి పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎస్ లింగయ్య తెలిపారు. 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' నిడమనూరు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మేలైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించవచ్చని, విత్తన ఎంపికలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వరంగ సంస్థలు విక్రయించే విత్తనాల వైపు మొగ్గు చూపాలన్నారు. విత్తన ఎంపికతోపాటు, రసాయన ఎరువుల వాడకం తగ్గించుకొని సాగు వ్యయం తగ్గించుకోని, అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థలో, కంపాసాగర్ విత్తనాభివృద్ధి సంస్థలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. టీజీ విత్తనాభివృద్ధి సంస్థ అధికారి రాంబాబు మాట్లాడుతూ విత్తనాభివృద్ధి సంస్థ రైతుల భాగస్వామ్యంతో, పాటు సందిపాడు వ్యవసాయ క్షేత్రంలో సాగు చేసిన వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. నిడమనూరు సహకార సంఘం విక్రయ కేంద్రం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో, సాగు నీటి వినియోగం తక్కువగా ఉండే పెసర్లు, కందులు, ఇతర రకాల పంటల సాగు మెళకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజయచంద్ర మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఆధార్ ఎలానో... ప్రతి సాగు క్షేత్రానికి భూధార్ తప్పనిసరి అని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, సహకార సంఘం చైర్మన్ వి అంజయ్య, మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్య, మార్కెట్ డైరెక్టర్ బి అశోక్, రైతులు కరుణాకర్ రెడ్డి, వున్నం శ్రీనివాసరావు, బొల్లం సైదులు, వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి నరసింహ చారి, మాజీ ఉపసర్పంచ్ దాసు, కుంచం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తాం


డ్రెయినేజీ పూడిక తీతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రధాన డ్రెయినేజీ కాల్వలో పేరుకుపోయిన చెట్లు, చెత్తాచెదారాన్ని ఆయన జేసీబీ సాయంతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో డ్రెయినేజీ నీరు ప్రవహించే ప్రధాన కాల్వలో కొన్నేళ్లుగా పిచ్చి చెట్లు, చెత్తాచెదారంతో పేరుకోని ఉండడంతో పట్టణంలో కాలువలు, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైందన్నారు. గతంలో డ్రెయినేజీల శుభ్రం కోసం మున్సిపల్ బడ్జెట్‌లో నిధులు వెచ్చిస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. మున్సిపల్ నిధులు వృథా కాకూడదన్న ఉద్దేశ్యంతో మున్సిపల్ జేసీబీలు, కార్మికులతో కాల్వలను శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ నయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

చందంపేట : పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం నేరెడుగొమ్ము మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ 4వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలనుఅమలు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరుగు పేరుతో రైతులకు మోసం చేయకుండా, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అంజయ్యనాయక్, పల్లె నర్సింహ, సుదర్శన్ రెడ్డి, పాండురంగారెడ్డి, బొమ్ము అచ్చయ్య, రమేష్, బొమ్ము రామాంజనేయులు, భిక్షం, బెజవాడ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని వినతి


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ఆదాయానికి గండి కొడుతున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదని, పారిశుధ్య వ్యవస్థను కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని, అన్ని శాఖల పనితీరు కూడా సరిగా లేదని, పర్యవేక్షణ లోపం చాలా ఉందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ వన్ టౌన్ అధ్యక్షుడు బంటు గిరి, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, రాజీ రెడ్డి, ఓబీసీ సెల్ నేత యాదగిరి తదితరులున్నారు.

శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. సోమవారం వార్డు ఆఫీసర్లుకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చేది వర్షాకాలం కావడం వల్ల వార్డు ఆఫీసర్లు వార్డులో తిరిగే సమయంలో ప్రధానంగా శిథిలావస్థలో ఇళ్లన్నంటిని గుర్తించి ముందస్తుగా నోటీసులను కూడా అందించాలన్నారు. అదే విధంగా ఇంటి పన్నులు, నీటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టే అన్నీ సర్వేలను వేగవంతం చేయాలన్నారు. వార్డుల్లో పారిశుధ్య, డ్రెయినేజీ వ్యవస్థను కూడా మెరుగు పరచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల సర్వే మాత్రం పకడ్బంగా నిర్వహించాలన్నారు. వార్డు ప్రజలు ఏమైనా సమస్యలు మీ దృష్టికి తీసుకవస్తే మీ పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఆస్తీ పన్నులు చెల్లించని వారికి ఈనెల 31వ తేదిలోగా ముందస్తుగా నోటీసులను జారీ చేయాలన్నారు. ఆ తరువాత ఆస్తీ పన్నుల వసూళ్లనే ముమ్మరం చేయాలన్నారు. అదే విధంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రీయను కూడా వేగవంతం చేయాలన్నారు. ఫోన్ల ద్వారా అయినా ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు సమాచారం అందించేందుకు ప్రత్యేక చర్యలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈఈ వెంకన్న, ఆర్ఓ కల్యాణి, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణలతో పాటు వార్డు ఆఫీసర్లు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయొద్దు


రైతులతో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, నాయకులు

డిండి : వరిధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయ్యొద్దని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కందుకూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. సరిపడా లారీలను అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆయన వెంట ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లాలూనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వానం నరేందర్‌రెడ్డి, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, కొండలు, సాయికుమార్, శ్రీకాంత్, రమేష్, వెంకటేష్ తదితరులున్నారు.

సీపీఎం నేత సుందరయ్యకు నివాళి


నిడమనూరు : సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


త్రిపురారంలో.

నిడమనూరు : సీపీఎం నేత సుందరయ్య వర్ధంతి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర నాయకుడు కత్తి లింగారెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీను, గురువయ్య, శేఖర్, బాల నారాయణ, ఉన్నారు.

పెద్దవూర : సీపీఎం నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం మండలంలోని ఊట్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల పార్టీ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు షేక్‌బషీర్, మండల నాయకులు దంతాల నాగార్జున, మల్లయ్య, కృష్ణారెడ్డి, కృష్ణ, దుర్గయ్య,అంజయ్య, సునిత, చెన్నయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలో సీపీఎం నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను, సీఐటీయూ మండల కన్వీనర్ నల్లగొండ నర్సిరెడ్డి, పాలూరి కృష్ణ, మదు, లచ్చయ్య, వెంకయ్య, సైదులు, వెంకన్న, అంజయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి ఎస్ఐగా రామ్మూర్తి



చింతపల్లి : చింతపల్లి మండల నూతన ఎస్ఐగా రామ్మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ యాదయ్య హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. మల్లెపల్లిలో విధులు నిర్వహిస్తున్న రామ్మూర్తి చింతపల్లి ఎస్ఐగా రామ్మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా సహించేదిలేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

కొండమల్లేపల్లి ఎస్ఐగా అజ్మీరా రమేష్



కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి నూతన ఎస్ఐగా అజ్మీరా రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన ముత్యాల రామ్మూర్తి చింతపల్లికి బదిలీ కాగా ఆయన స్థానంలో దేవరకొండ ఎస్ఐ అజ్మీరా రమేష్ కొండమల్లేపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భగా ఎస్ఐ అజ్మీరా రమేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

చందంపేట ఎస్ఐగా లోకేష్

చందంపేట : చందంపేట నూతన ఎస్ఐగా లోకేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన సతీష్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పరిధిలోని మునగాల నుంచి లోకేష్ చందంపేటకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రత్యేక తూములు ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ : నాగార్జునసాగర్ ఎడమకాల్వ మేజర్, మైనర్లకు ప్రత్యేక తూములు, కాల్వలు ఏర్పాటు చేయాలని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. సోమవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాగర్ జలాశయం నుంచి ఎడమకాల్వ మేజర్, మైనర్ కాల్వల ద్వారా పంట పొలాలకు నీరు రాక సుమారు 60ఏండ్లు కావొస్తుందన్నారు. దీంతో రైతులు చేసేదేమి లేక ఎంతో కష్టపడి కాల్వలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ నీరు సరిగా రాక పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి సాగర్ ఎడమకాల్వకు సంబంధించిన మేజర్, మైనర్ కాల్వల నుంచి ప్రత్యేక తూములు, కాల్వలను ఏర్పాటు చేసి చెరువులకు నీళ్లు వచ్చేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జల్లి రోశయ్య, ఇంద్రపల్లి గురవయ్య, గంగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

బడి బాట వాయిదా వేయాలి

నల్లగొండ : బక్రీద్ సందర్భంగా బడి బాట వాయిదా వేయాలని మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు యం.ఏ.గఫూర్, ప్రధాన కార్యదర్శి ఎండీ ముబీన్ ఒక ప్రకటనలో డీఈఓను కోరారు. జూన్ 6వ తేదీ నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, జూన్ 7న బక్రీద్ సందర్భంగా బడిబాట షెడ్యూల్‌లో మార్పు చేయాలన్నారు. జూన్ 9 నుంచి బడిబాట నిర్వహించాలని కోరారు.

విద్యుదాఘాతంతో గృహోపకరణాలు దగ్ధం

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని పలు ఇళ్లలో సోమవారం విద్యుత్ గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. స్థానిక సబ్ స్టేషన్‌లో సోమవారం ఉదయం 5.30గంటల సమయంలో పెద్ద శబ్దం రావడంతో పాటు చుట్టు పక్కల ఇళ్లలో పలు ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సబ్ స్టేషన్‌లో పేలుడు శబ్దం రావడంతో పాటు చుట్టు పక్క ఇళ్లలోని ఫ్యాన్లు, టీవీలు, స్విచ్ బోర్డులు, వైర్లు కాలిపోయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పలు ఇళ్లను పరిశీలించి మాట్లాడారు. నాలుగైదేళ్ల నుంచి సబ్ స్టేషన్ చుట్టుపక్కల ఇళ్లలో విద్యుదాఘాతం జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోఊపించారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి కాలిపోయిన ఎలక్ట్రానిక్ పరికరాల నష్టాన్ని అంచనా వేసి బాధితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఎం నాయకులు పుల్లెంల శ్రీకర్, దేవిరెడ్డి మల్లారెడ్డి, లెనిన్‌రెడ్డి, నర్సిరెడ్డి ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్

హాలియా : మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో పలు మండలాలకు చెందిన 132 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని రామడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొడ్డుపల్లి దుర్గయ్య అనారోగ్య కారణంగా మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసంతాపం తెలిపారు. మృతి చెందిన దుర్గయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్‌కుమార్, నాయకులు గౌనీ రాజారమేష్‌యాదవ్, సపావట్ పాండునాయక్, మొసంగి వెంకటేశ్వర్లు, సజ్జల రఘుపతిరెడ్డి, మజహార్ మొయినోద్దీన్, బానుచందర్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, తక్కెళ్లపల్లి సైదులు, బూడిద విజయ్, రెవెన్యూ సిబ్బంది, లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


కమలా నెహ్రూ ఆస్పత్రిలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : పెద్దవూర మండలం పెద్దగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పిడిగం వెంకటేశ్వర్లు(31) మృతిచెందాడు. స్థానిక ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సోమవారం కమలానెహ్రూ ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు నాగరాజు, నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

త్రిపురారం : మండలంలోని రాగడప గ్రామ మాజీ సర్పంచ్ బొల్లం వెంకటేశ్వర్లు తల్లి సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి రాగడపలో మృతురాలి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కలకొండ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పాశనబోయిన సైదయ్య, పానుగోతు రాందాస్, మాదా వెంకటేశ్వర్లు, పొట్టిపాక రవి కుమార్, ఈశ్వరయ్య చారి, బోల్లం సైదయ్య,, పొట్టిపాక వెంకటేశ్వర్లు, బిక్షం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మాడుగులపల్లి : మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన నిమ్మల మల్లయ్య, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డిలు అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో మల్లయ్యకు రూ.36వేలు, శ్రీనివాస్‌రెడ్డికి రూ.26,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. సోమవారం ఆచెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గౌని నిరంజన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరమని, ఆపదలో ఉన్న వారు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీజేపీ నూతన కార్యవర్గం ఎన్నిక

మాడుగులపల్లి : బీజేపీ మాడుగులపల్లి మండల నూతన కార్యవర్గాన్ని పార్టీ మండల ఇన్‌చార్జ్ సజ్జల నాగిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడిగా ఇటికాల జాన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఉయ్యాల పాండు, చిట్లింకి మల్లేష్, నంద్యాల శ్రీను, ఆవుల చంటి, ప్రధాన కార్యదర్శిగా వేముల లక్ష్మణ్, కోశాధికారిగా ఉయ్యాల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇటికాల జాన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన మండల, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

టీయూడబ్ల్యూజే హెచ్ 143 కార్యవర్గం ఎన్నిక

హాలియా : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (హెచ్143) సాగర్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హాలియాలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోరేపల్లి ప్రసన్న కుమార్, ప్రధానకార్యదర్శిగా కొట్టె సైదులు, గౌరవ అధ్యక్షుడిగా కంభంపాటి గురువయ్య, ఉపాధ్యక్షుడిగా సలికంటి వెంకటయ్య, తన్నీరు నగేష్, కోశాధికారిగా కత్తి సైదయ్య, ప్రచార కార్యదర్శిగా వనమాల కోటి, కార్యదర్శులుగా పోతుగంటి శ్రీనివాస్, పడిశల సైదులు, కార్యవర్గ సభ్యుడిగా లట్టుపల్లి కాశయ్య, రమావత్ నరేష్ నాయక్ , నల్లమెట్టి రమణ, కొండమీది సైదయ్యలను ఎన్నుకున్నారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు కృషి

నిడమనూరు: మండలంలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ జే శరత్ కుమార్ తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఆపరేషన్ మెయింటనెన్స్ విభాగం కొత్త సెల్ ఫోన్ నంబర్లను కేటాయించినట్లు ఏఈ తెలిపారు. తుమ్మడం సబ్ స్టేషన్ 8712469439, గుంటిపల్లి సబ్ స్టేషన్ 8712469440, ముప్పారం సబ్ స్టేషన్ 8712469441, నిడమనూరు సబ్ స్టేషన్ కు 8712469443, విద్యుత్ ఏఈ నిడమనూరు 8712469405 నంబర్లలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంప్రదించవచ్చని ఏఈ తెలిపారు.

రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

గుర్రంపోడు : ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపి 20రోజులు గడుస్తున్నా నేటికీ తక్‌పట్టీలు(రశీదు) ఇవ్వలేదని, ఆ మిల్లులపై చర్యలు తీసుకోవాలని చామలోనిబావి గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. పది లారీల ధాన్యం మల్లేపల్లి మండలం గుమ్మడవల్లి సాయి లక్ష్మీ రైస్‌మిల్లు, నల్లగొండ మండలం కేశరాజుపల్లిలోని కనకమహాలక్ష్మీ రైస్ మిల్లులో రైతుల ధాన్యాన్ని కట్ చేస్తామని ఐకేపీ వాళ్లకు చెప్పి రశీదులు ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. మిల్లుల యజమానులపై చర్యలు తీసుకొని రైతులకు రశీదులు వెంటనే ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విప్లవ రైతు సంఘం అధ్యక్షుడు జక్కుల నర్సింహ్మా, రైతులు మంటిపల్లి అంజనేయులు, చెవ్వ రమేష్, మంటిపల్లి తిరుమల, యాదగిరి, చంద్రారెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చదివి, ఉపాధి లేని వారికి ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ శౌరీ సూచించారు. 2017–2020 మధ్య చదివిన 19నుంచి 25ఏళ్ల వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు కొండమల్లేపల్లిలోని కళాశాలలో మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న అమ్మవారి జాతర

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని మహిషాసురమర్దిని అమ్మవారి జాతరలో భాగంగా సోమవారం తెల్లవారుజామున అమ్మవారి బియ్యం కోల కార్యక్రమాన్ని ఆచార మంతులు, వతనదారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి జాతరను బియ్యం కోలతోనే ప్రారంభం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రాంమోహన్‌శర్మలు ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం

కొండమల్లేపల్లి : మండలంలోని చెన్నారం గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమావత్ జగన్ నాయక్, కళ దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్‌నాయక్, శ్రీనయ్య, గురువాచారి, సాయిలు, వెంకటేష్, విశ్వనాథం, రామకృష్ణ,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.